




మన
# భానుపురి
ఇది సూర్యాపేట వార్తల ఉషాకిరణం

శుక్రవారం 19 జూన్ 2026 ఎడిటర్ :- బచ్చు పురుషోత్తం పేజీలు :- 3








## భారీ వర్షాలు, వరదల పట్ల యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలి





**– జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్**

భానుపురి /సూర్యాపేట కలెక్టరేట్

రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని, ఎలాంటి విపత్తులనైనా ఎదుర్కొనేందుకు జిల్లా అధికార యంత్రాంగం పూర్తి స్థాయిలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఆదేశించారు. విపత్తు నిర్వహణ, సహాయక చర్యలపై అన్ని ప్రభుత్వ శాఖల ఉన్నతాధికారులతో కలెక్టర్ సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి శాఖ తమ బాధ్యతలను గుర్తించి, ముందస్తు ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని స్పష్టం చేశారు. ఎలాంటి విపత్కర పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు వీలుగా జిల్లా యంత్రాంగం పటిష్టమైన కార్యాచరణతో సిద్ధంగా ఉండాలని తెలిపారు. ముఖ్యంగా గత అనుభవాలు, జరిగిన నష్టాలను దృష్టిలో ఉంచుకుని, ఈసారి ముందస్తు ప్రణాళికతో మరింత అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. భారీ వర్షాల పట్ల జిల్లా అధికారులు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యంగా గ్రామ స్థాయిలో పంచాయతీ కార్యదర్శులు అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించలని, అదే విధంగా మండల స్థాయిలో రెవెన్యూ విభాగం తరపున తహశీల్దార్లు, డీపీఓలు, ఇతర అధికారులు బాధ్యత వహించాలని ఆదేశించారు. మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీల పరిధిలో లోతట్టు ప్రాంతాలు, వరద ముంపునకు గురయ్యే కాలనీలను, ఎక్కువ ఇళ్లు దెబ్బతినే అవకాశం ఉన్న ఏరియాలను ముందుగానే ఐడెంటిఫై చేయాలని సూచించారు. వరద బాధితులను తరలించేందుకు వీలుగా ప్రతి గ్రామంలోనూ ఎత్తైన ప్రాంతంలో ఉన్న కమ్యూనిటీ హాళ్లు, రీహ్యాబిలిటేషన్ సెంటర్లు, రైతు వేదికలను గుర్తించాలని, అక్కడికి వెళ్లేందుకు సరైన రహదారి సౌకర్యం, ప్రాథమిక వసతులు, నీరు, విద్యుత్ సరఫరా ఉండేలా చూసుకోవాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో రోడ్లపై నీరు నిలవకుండా డీవాటరింగ్ పంపులను సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా, సహాయక చర్యల కోసం పోలీసు శాఖ సమన్వయం తీసుకోవాలని, విపత్తుల సమయంలో అగ్నిమాపక శాఖ నోడల్ ఏజెన్సీగా వ్యవహరిస్తుందని వారితో పాటు ఎస్డిఆర్ఎఫ్ బృందాలు కూడా సహాయక చర్యలకు సిద్ధంగా ఉంటాయని వివరించారు. రెస్క్యూ ఆపరేషన్లకు అవసరమైన రోప్స్, కట్టర్స్, లైఫ్ జాకెట్లు వంటి సామగ్రిని అందుబాటులో ఉంచాలని, అవసరమైతే తక్షణమే ప్రొక్యూర్మెంట్ చేసుకోవాలని ఫైర్ డిపార్ట్మెంట్‌ను కలెక్టర్ ఆదేశించారు. భారీ వర్షాలు వరుసగా కురిసినప్పుడు పాత, శిథిలావస్థకు చేరిన ఇళ్లు, గోడలు కూలిపోయే ప్రమాదం ఉందని, గతంలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని, మున్సిపల్, గ్రామ పంచాయతీ అధికారులు అలాంటి భవనాలను గుర్తించి, అత్యవసర సమయాల్లో అక్కడి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేలా చర్యలు చేపట్టాలని అన్నారు. చెరువులకు గండ్లు పడే అవకాశం ఉన్నందున వాటి కిందున్న ముంపు గ్రామాలను ముందే గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయాల్లో అధికారులందరూ ఒకరికొకరు అందుబాటులో ఉండేలా కమ్యూనికేషన్ బుక్‌లెట్ రూపొందించాలని తెలిపారు. విపత్తు నిర్వహణలో భాగంగా అన్ని మున్సిపాలిటీలు, మండలాల్లో ముందస్తుగా మాక్ ఎక్సర్‌సైజ్ కండక్ట్ చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి ప్రేమ్ రాజ్, జడ్పీ సీఈఓ శిరీష, జిల్లా పంచాయతీ అధికారి యాదగిరి, డిఎంహెచ్ఓ వెంకటరమణ, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి ఇతర జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు

## బి ఆర్ ఎస్ వి నాయకుల అక్రమ అరెస్ట్

భానుపురి /సూర్యాపేట టౌన్



ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని పాఠశాలలో కనీస వసతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ నిరసనలకు పిలుపునిచ్చిన బి.ఆర్.ఎస్ వి నాయకులను అక్రమ అరెస్టు చేయడం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ నిరంకుశత్వానికి అద్దం పడుతుందని టిఆర్ఎస్వి సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ లు కల్లెట్లపల్లి శోభన్ బాబు, ముదిరెడ్డి అనిల్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఆకుల లవకుశ లు అన్నారు. విద్యా రంగ, విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరసనలకు పిలుపునిచ్చిన బిఆర్ఎస్వి నాయకులను గురువారం వేకువజామున పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి ఆయా పోలీస్ స్టేషనులకు తరలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఉందా? అని పోలీసులు దుర్మార్గంగా వ్యవహరిస్తూ బి ఆర్ ఎస్ విద్యార్థి నాయకులను అక్రమంగా అరెస్ట్ లు చేస్తున్నారనీ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని సమస్యలపై ప్రశ్నించినా, నిలదీసినా కేసులు పెట్టడం, అరెస్టులు చేయడం దురదృష్టకరమన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుర్తుంచుకోవాలనీ కేసులకు, అరెస్టులకు భయపడే ప్రసక్తే లేదన్నారు. తెలంగాణ ఉద్యమ స్ఫూర్తితో ప్రజల పక్షాన పోరాడుతూనే ఉంటామనీ ఎన్నికల సమయంలో ఇచ్చిన 420 హామీలు, ఆరు గ్యారెంటీలను పూర్తిగా అమలు చేసే వరకు నిరంతరం ప్రజల తరఫున ప్రశ్నిస్తూనే ఉంటామన్నారు. ప్రజల హక్కుల కోసం మా పోరాటం నిరంతరం కొనసాగుతుందన్నారు. ఫీజ్ రియాంబర్స్మెంట్ పెండింగ్ బకాయిలు విడుదల చేసి, పాఠశాలల్లో విద్యార్థులకు కనీస వసతులు కల్పించేంత వరకు మా పోరాటం ఆగదనీ అక్రమ అరెస్టులతో అడ్డుకోవాలని చూస్తే మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

## ఆర్థిక సహకారం అందజేసిన అర్చకులు,శ్వాస్ సభ్యులు

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణానికి చెందిన కాటూరి వెంకటాచార్యులు గత కొంతకాలంగా పార్కిన్సన్ అనే వ్యాధితో బాధపడుతూ తీవ్ర అనారోగ్యంతో మంచం మీదనే ఉండడం చేత వారిని పట్టణంలోని పలు ఆలయాల అర్చకులు వారిని, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం 31,500/ (ముప్పై ఒకవేయి ఐదు వందల రూపాయలు) 50 కేజీల బియ్యమును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. మరికొంత ఆర్థిక సహకారం అందించుటకు ప్రయత్నం చేస్తామని వేణుగోపాలాచార్యులు తెలిపారు. అర్చకులు, శ్వాస్ సభ్యులు మురళీధరాచార్యులు, దరూరి రామానుజాచార్యులు, శ్రీధరాచార్యులు, శ్రీనాథ్ ఆచార్యులు సంకర్షణాచార్యులు, చింతాడ రామానుజాచార్యులు, దరూరి శ్రీకాంత్ ఆచార్యులు తదితరులు పాల్గొన్నారు. ఎవరైనా దాతలు ఆర్థిక సహకారం చేయదలుచుకున్న వారు తమను సంప్రదించాలని వారు కోరారు. లేదా వారి కుటుంబ సభ్యులకు అందజే యవచ్చని తెలిపారు. ఆర్థిక సహకారం అందించిన అర్చక బృందానికి వేణుగోపాలాచార్యులు ధన్యవాదములు తెలిపారు. ఎవరికి ఏ కష్టంవచ్చినా అందరం కలిసి ఆదుకుంటామని తెలిపారు.

## సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ నియామకం

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ పొలిటికల్ చైర్మన్ గా రాచకొండ శ్రీనివాస్ నియామకం అయ్యారు. ఈ మేరకు పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు చేతులు మీదిగా గురువారం నియామ పత్రం అందుకున్నారు. వీరు జిల్లా కాంగ్రెసు నాయకులుగా,పబ్లిక్ క్లబ్ కార్య వర్గ సభ్యులుగా,జిల్లా ఆర్య వైశ్య మహాసభ ఉపాధ్యక్షులు గా, శ్రీ వాసవి సేవాసమితి ఉపాధ్యక్షులుగా సేవలు అందిస్తున్నారు. వీరి నియామకం పట్ల శ్రీ వాసవి సేవాసమితి జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపారు.

## సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలుగా మిట్టపల్లి శ్రీదేవి నియామకం

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహిళా సంఘం అధ్యక్షురాలుగా మిట్టపల్లి శ్రీదేవి నియామకమయ్యారు. ఈ మేరకు గురువారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. మీరు గతంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్షురాలుగా ఎన్నో సేవలందించారు. వీరి నియామకం పట్ల శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపారు.






## ప్రైవేటు స్కూల్స్ లో అధిక ఫీజు లను నియంత్రణ చేయాలి

**-విద్యా హక్కు చట్టం -2009 ని అమలు చేయాలి**

**-టిఆర్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్**



భానుపురి /సూర్యాపేట టౌన్

ప్రైవేట్ స్కూళ్లలో ఫీజులపై నియంత్రం లేదని, ఇష్ట రాజ్యాంగ ఫీజులు వసూలు చేస్తున్నారని, ఫీజులు కట్టలేక చాలామంది మధ్యతరగతి తల్లిదండ్రులు తమ పిల్లల్ని చదివించలేని పరిస్థితి ఏర్పడిందని తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టె జానయ్య యాదవ్ అన్నారు. గురువారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ సూర్యాపేటలో విద్యావ్యవస్థ పూర్తిగా వ్యాపారంగా మారిందని, చాలా పాఠశాలలో అడ్డగోలుగా ఫీజు వసూలు చేస్తున్నారని అన్నారు. కొన్ని పాఠశాలలో మధ్యతరగతి వారు తమ పిల్లలను చదివించలేని పరిస్థితి ఏర్పడిందని ఆయన చెప్పారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాహక్కు చట్టం 2009 ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రం లో విద్యాహక్కు చట్టాన్ని జిల్లాలో కచ్చితంగా అమలు చేయాలని అందుకోసం తాము పోరాటం చేస్తామని అన్నారు. పేదలకు రాజ్యాంగం కల్పించిన హక్కును జిల్లా యంత్రాంగం అమలు చేయడం లేదని ఆయన అన్నారు. ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులతో పాటు పుస్తకాలు ఇంకా యూనిఫాంలు స్టేషనరీ బలవంతంగా అంట కడుతున్నారని, వీటి కోసం పెద్ద మొత్తంలో డబ్బులు వసూలు చేస్తున్నారని వీటి పై జిల్లా యంత్రాంగం ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని ఆయన అన్నారు. ప్రైవేటు స్కూల్స్ లో పేరెంట్స్ కమిటీని పొలిటికల్ కమిటీని ఏర్పాటు చేయాలని ఫీజులపై కచ్చితంగా నియంత్రణ చేయాలని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ విద్యార్థి విభాగం ఆధర్యంలో అన్ని పాఠశాలలో తాము ఆందోళన చేస్తామని చెప్పారు. అలాగే ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన చేయాలని, మరుగుదొడ్లు సౌకర్యం లేక విద్యార్థినులు చాలా ఇబ్బందులు పడుతున్నారని, ప్రభుత్వ పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణం చేసి పరిశుభ్రంగా ఉంచడానికి తగిన సిబ్బంది నియమించాలని ఆయన అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ సభ్యులుగా గోపారపు రాజు నియామకం

భానుపురి/ హైదరాబాద్



సూర్యాపేట కు చెందిన గోపారపు రాజు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అసోసియేట్ కార్యవర్గ సభ్యులుగా నియామకమయ్యారు. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య మహా సభ అధ్యక్షులు అమరవాది లక్ష్మీనారాయణ సంఘ కార్యాలయం లో నియామక పత్రం అందుకున్నారు. వీరు గత కొన్ని సంవత్సరాలుగా ఆర్యవైశ్య సంఘం కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని అధ్యక్షులు కోరారు. ఈ కార్యక్రమంలో మహాసభ ప్రధాన కార్యదర్శి కొండ్లె మల్లికార్జున్, వాసవి సేవా కేంద్రం ప్రధాన కార్యదర్శి ఉప్పల రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోమా ప్రవీణ్ నియామకం

భానుపురి /సూర్యాపేట టౌన్



సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ ఆర్గనైజింగ్ సెక్రటరీగా సోమ ప్రవీణ్ నియామకమయ్యారు. ఈ మేరకు గురువారం సూర్యాపేట పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బెలిదే శ్రీనివాసులు చేతుల మీదుగా నియామక పత్రం అందుకున్నారు. వీరు గతంలో పట్టణ ఆర్యవైశ్య మహాసభ జాయింట్ సెక్రటరీగా, ప్రస్తుతం శ్రీ వాసవి సేవా సమితి జిల్లా కోశాధికారిగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు. వీరి నియామకం పట్ల శ్రీ వాసవి సేవా సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బచ్చు పురుషోత్తం శుభాకాంక్షలు తెలిపారు.

## ఈనెల 13 నుంచి యోగా పై అవగాహన కార్యక్రమాలు

భానుపురి /కూసుమంచి




యోగాను తమ రోజువారీ జీవన విధానంలో ఒక భాగం కావాలని ప్రభుత్వ హోమియో వైద్యశాల వైద్యురాలు పోరిక జ్యోతి, యోగా శిక్షకురాలు మాధవి పేర్కొన్నారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని స్థానిక హోమియో వైద్యశాలలో గురువారం అవగాహన కార్యక్రమంలో మాట్లాడారు. ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 నుంచి నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. యోగా చేయడం వల్ల దీర్ఘకాలిక ఆరోగ్య సమస్యల నుంచి అధికమించ వచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది ఐ.రామకృష్ణ, వి.రాధాకుమారి తదితరులు పాల్గొన్నారు.

## టి యు డబ్ల్యు జే నాయకుడిని పరామర్శించిన విరాహత్ అలీ

భానుపురి /హైదరాబాద్



ఆందోల్ నియోజకవర్గ సీనియర్ పాత్రికేయుడు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా సీనియర్ నాయకుడు భూమయ్య రెండు రోజుల క్రితం బ్రెయిన్ స్ట్రోక్ కు గురై బోయిన్ పల్లిలోని హెకా రిహబ్ హాస్పిటల్ లో చేరారు. ఈ సమాచారాన్ని అందుకున్న యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కె. విరాహత్ అలీ గురువారం ఆసుపత్రికి చేరుకొని, భూమయ్యను పరామర్శించి మనోధైర్యాన్ని అందించారు. మెరుగైన చికిత్స కోసం ఆసుపత్రి వైద్యులతో మాట్లాడారు. అనంతరం రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహాను విరాహత్ కలిసి, భూమయ్యకు సహకారం అందించాలని కోరగా, మంత్రి స్పందిస్తూ తగు చర్యలు చేపట్టారు.

## సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను సందర్శించిన అదనపు కలెక్టర్ భాస్కర్ రావు







భానుపురి/యాదాద్రి భువనగిరి

యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలను జిల్లాఅదనపు కలెక్టర్ భాస్కర్ రావు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ తరగతి గదులు, విద్యార్థుల హాజరు, భోజనశాల, ఇతర మౌలిక సదుపాయాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. పాఠశాల పరిసర ప్రాంతాలను పరిశీలించారు. మొత్తం ఎంతమంది ఉపాధ్యాయులు ఉన్నారని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థుల, సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు , మధ్యాహ్నం భోజనం పథకం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను పరిశీలించి మెనూ ప్రకారం విద్యార్థులకు రుచికరమైన ఆహారం అందించాలన్నారు. పాఠశాలలో విద్యార్థులకు అందిస్తున్న సౌకర్యాలు, ఆహార నాణ్యత మరియు నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## భవిత కేంద్రమును ఆకస్మికంగా తనిఖీ

-జిల్లా ఐఈ కో-ఆర్డినేటర్ మరియు సి ఎం ఓ రేణుక మేడం



భానుపురి /హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాటలో భాగంగా (ఇంక్లూజివ్ ఎడ్యుకేషన్) సందర్భంగా జిల్లా సహిత విద్య కోఆర్డినేటర్ రేణుక మేడం భవిత కేంద్రమును సందర్శించెను ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలకు అన్ని సదుపాయాలు చక్కగా కల్పించినారని మంచి కార్యక్రమాలు చేస్తున్నారు మరియు సమగ్ర శిక్ష అభియాన్ ద్వారా ఉపకరణాలు అలవెన్స్ ఇప్పించబడును మరియు ఫిజియోథెరపీ వంటి కార్యక్రమాలు నిర్వహించబడు తున్నాయని పిల్లలకు కావలసిన తర్ఫీదులు భవిత కేంద్రంలోనీ నిర్వాహకులు నేర్పిస్తారని కాబట్టి భవితా కేంద్రాలను దివ్యాంగ చిన్నారులు మరియు వారి తల్లిదండ్రులు ఉపయోగించుకోవాలని కోరనైనది. ఇంకా వారి వెంట హుజూర్నగర్ మండల విద్యాధికారి సైదా గారు జడ్పీహెచ్ఎస్ (బి) ఎన్ఎస్పి క్యాంప్ ఇంచార్జ్ హెచ్ఎం జానీ గారు సూర్యాపేట జిల్లా విద్యాశాఖ కార్యాలయ సిబ్బంది వెంకటేశ్వర్లు గారు మరియు ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ మీరా గారు, భవిత కేంద్రం నిర్వాహకులు,శ్రీనివాస్ కేర్ వాలంటరీ నాగమణి మరియు బయట కేంద్రం నందిని చిన్నారులు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు..

## ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో విస్తృత ప్రచారం



భానుపురి/నేరేడుచర్ల

ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నేరేడుచర్ల ప్రధానోపాధ్యాయులు బట్టు మధు నాయకత్వంలో ఉపాధ్యాయ బృందం నేరేడుచర్ల పట్టణంతో పాటు జగనతండా, పులగంబండ తండా, ముసి ఒడ్డు తండా గ్రామాల్లో ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించింది. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు సాధిస్తున్న ప్రతిభ, ప్రభుత్వం అందిస్తున్న విద్యా సదుపాయాలు, బాలురకు కల్పిస్తున్న హాస్టల్ వసతి, విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం చేపడుతున్న వివిధ కార్యక్రమాల గురించి తల్లిదండ్రులకు వివరించారు. అలాగే సంబంధిత కరపత్రాలను పంపిణీ చేసి, తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి నాణ్యమైన విద్యను అందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం. సైదులు, రషీద్ ఖాన్, జానకి, రాములు, శౌరి, వెంకటేశ్వరరావు, మాధవి, నాగమణి, అశ్రోన్, ఎన్.వి. జానయ్య, బికోజి, యాదగిరి, రామ్మూర్తి, బాలు, శ్రీనివాస్ రెడ్డి, శ్రీను, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేటలో ఘనంగా వనమహోత్సవం



భానుపురి /సూర్యాపేట

జిల్లా అటవీ శాఖ అధికారి కార్యాలయంలో వనమహోత్సవ వేడుకలు గురువారం అత్యంత ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా కార్యాలయ ఆవరణలో జిల్లా అటవీ శాఖ అధికారి (డీఎఫ్ఓ) దామోదర్ రెడ్డి, ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ (ఎఫ్ఆర్ఓ) జె.ఆదిత్య సిబ్బందితో కలిసి పెద్ద ఎత్తున మొక్కలు నాటారు. అనంతరం డీఎఫ్ఓ దామోదర్ రెడ్డి మాట్లాడుతూ పర్యావరణ సమతుల్యతను కాపాడేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని, వాటిని కేవలం నాటడమే కాకుండా రక్షించే బాధ్యతను కూడా తీసుకోవాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలకు పచ్చని పర్యావరణాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అడవుల రక్షణ అందరి కర్తవ్యమని, ఎవరైనా చట్టవిరుద్ధంగా చెట్లను నరికితే కఠిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన గట్టిగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, మంజుల, సైదులు, అటవీ శాఖ సిబ్బంది మరియు పర్యావరణ ప్రేమికులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యోగా డేని విజయవంతం చేయండి

-జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్




భానుపురి/నల్గొండ

ఈనెల 21వ తేదీన జరిగే యోగా డేని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. గురువారం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో ఔట్డోర్ స్టేడియంలో ఆదివారం ఉదయం 6 గంటలకు జరిగే యోగా డే పోస్టర్ను ఆవిష్కరించి ఆయన మాట్లాడుతూ యోగా డేలో అధికారులతో పాటు యోగ క్రీడాకారులు, స్వచ్ఛంద సంస్థలు పాల్గొని సామూహిక యోగా కార్యక్రమం లో పాల్గొన లని, యోగ డే ని పండుగ వాతావరణంల నిర్వహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీనివాస్, జిల్లా యువజన క్రీడ అధికారి అక్బర్ అలీ, ఆయుష్ డాక్టర్లు బుష్రా రుచిత, డిపిఎం కళ్యాణ్, యోగా గురువులు శ్యాంసుందర్, కరుణాకర్, రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్ కుమార్, శివ, మంజునాథ్, జ్యోతి, బజరంగ్ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు

## విద్యుత్ తీగల వల్ల పొంచి ఉన్న ప్రమాదం

భానుపురి /సూర్యాపేట టౌన్



జిల్లా కేంద్రంలోని 9వ వార్డులో విద్యుత్ తీగ ప్రమాదకర స్థితిలో ఉండటంతో స్థానిక ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ప్రస్తుతం వర్షాకాలం కావడంతో గాలులు, వర్షాల ప్రభావంతో తీగ ఎప్పుడైనా తెగి సమీపంలోని ఇళ్లపై పడే అవకాశం ఉందని కాలనీవాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.తీగ బాగా వంగి ఉండటంతో ఎప్పుడు ప్రమాదం సంభవిస్తుందోనన్న భయం నెలకొంది. ఈ ప్రాంతంలో చిన్నపిల్లలు, వాహనదారులు ఎక్కువగా సంచరిస్తుండటంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు.వెంటనే స్పందించి దెబ్బతిన్న విద్యుత్ తీగను తొలగించి, దాని స్థానంలో కొత్త తీగను ఏర్పాటు చేయాలని విద్యుత్ శాఖ అధికారులను వారు కోరుతున్నారు. ప్రమాదం సంభవించే ముందు అధికారులు తక్షణ చర్యలు చేపట్టి ప్రజల ప్రాణాలు, ఆస్తులను కాపాడాలని కాలనీవాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## రెండు రోజుల ట్రైనింగ్ కార్యక్రమం విజయవంతం

-డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ ఎస్ రామారావు

భానుపురి /హుజూర్ నగర్



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తలపెట్టిన" అన్న అక్క మెంటార్షిప్ ప్రోగ్రాం" ను మన ప్రభుత్వ డిగ్రీ కళాశాల హుజూర్నగర్ నందు జూన్ 17,18 తేదీలలో రెండు రోజుల ట్రైనింగ్ కార్యక్రమంలో భాగంగా రెండవ రోజు AI బోధన యొక్క శిక్షణ తరగతులను ఎల్ హరి ప్రసాద్ గారు విద్యార్థులకు మరియు బోధన సిబ్బందికి AI బోధన పై అవగాహన కల్పించారు. రెండవ రోజు ముగింపు కార్యక్రమంలో భాగంగా కళాశాల ప్రిన్సిపల్ ఎస్ రామారావు గారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ ఆర్టిఫిషి యల్ ఇంటెలిజెన్స్ ని విద్యార్థి చదువులో కానీ, కావలసిన టువంటి సమాచారాన్ని సేకరణలో కానీ మరియు బోధనలో కానీ కాల వ్యవధిని తగ్గించుకోవటానికి మరియు సులభత రమైనటువంటి బోధన పద్ధతులను ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ ద్వారా అందిపుచ్చుకోవచ్చని విద్యార్థులకు తెలియపరిచారు. ఈ కార్యక్రమంలో నోడల్ ఆఫీసర్స్ బి నాగార్జున, డాక్టర్ జె వెంకటేశ్వర్లు, పి శ్రీనివాసు మరియు కళాశాల బోధన సిబ్బంది శ్రీనివాస్, ప్రియాంక, బాలరాజు, డాక్టర్ నగేష్, లక్ష్మీనారాయణ , సైదా నాయక్ ఇతర కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.